TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 183 | శుక్రవారం 26-06-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవం:

# హాజరైన ముగ్గురు సీఎంలు

## జల వివాదాలను పరిష్కరించుకుందాం: సీఎం రేవంత్‌రెడ్డి

### నదుల అనుసంధానంతో గుజరాత్‌లో సమృద్ధిగా జలాలు: సీఆర్ పాటిల్






బళ్లారి: కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నూతన గేట్లను ప్రారంభించారు. 2024 ఆగస్టులో వచ్చిన వరద ప్రవాహానికి 19వ గేటు కొట్టుకుపోయింది. దీంతో ఆ ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ సూచనతో రూ.51 కోట్లతో 33 కొత్త గేట్లను అమర్చారు. మూడు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తుంగభద్ర నది ఒడ్డున.. బళ్లారి వేదికగా జరిగిన ఈ సమావేశం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన 33 నూతన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.“తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుంది. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలు తీరుస్తుంది. తక్కువ మాట్లాడటం. అత్యంత వేగంగా పనిచేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత. అలాంటి వ్యక్తి..

## భారత్‌లో అమెజాన్ భారీ పెట్టుబడులు..

# మోదీతో సీఈవో భేటీ

*●ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సీఈఓ ఆండీ జెస్సీ గురువారం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో ఏఐ, క్లౌడ్ సేవలను భారత్‌లో భారీగా విస్తరిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం రానున్న 5 ఏళ్లలో అదనంగా 13 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు.*



ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సీఈఓ ఆండీ జెస్సీ గురువారం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో ఏఐ, క్లౌడ్ సేవలను భారత్‌లో భారీగా విస్తరిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం రానున్న 5 ఏళ్లలో అదనంగా 13 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు. ఆరు నెలల క్రితం దేశంలో 35 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతామని అమెజాన్ వెల్లడించగా..తాజా ప్రకటనతో తమ మొత్తం పెట్టుబడి ప్రణాళికలు 48 బిలియన్ డాలర్లకు చేరాయని అమెజాన్ సీఈవో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా మోదీతో కలిసిన ఫొటోలను పంచుకున్నారు.“భారత్‌లో దీర్ఘకాల వాణిజ్యానికి అమెజాన్ కట్టుబడి ఉంది. 2030 నాటికి ఏఐ, క్లౌడ్ సేవలను భారీగా విస్తరించనుంది. ఇందుకోసం 48 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టనున్నాం. 2030 నాటికి 3.8 మిలియన్ ఉద్యోగాలను కల్పిస్తాం. 80 బిలియన్ డాలర్ల ఇ-కామర్స్ ఎగుమతులను సృష్టిస్తాం.

## క్రూడాయిల్ ధరలో స్థిరత్వం వస్తే సర్‌ఛార్జ్ ఊరట రామ్మోహన్ నాయుడు

**●ప్రస్తుతం అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా ప్రతి 15 రోజులకోసారి సమీక్షించి దేశీయంగా ఏటీఎఫ్ ధరలను నిర్ణయిస్తున్నారు. మరోవైపు, ఏవియేషన్ సెక్టార్‌కు మద్దతు ఇచ్చేందుకు రూ.10వేల కోట్లతో స్టెబిలైజేషన్ ఫండ్‌ను కూడా కేంద్రం ఏర్పాటు చేసింది.**

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో చమురు ధరలు భగ్గుమన్నాయి. ఏటీఎఫ్ ధరలూ ఆకాశాన్ని తాకాయి. దీంతో విమానయాన కంపెనీలు ఫ్యూయల్ సర్‌ఛార్జీలు, అదనపు ఛార్జీలు వసూలు చేయడం మొదలుపెట్టాయి.





## ఖైరతాబాద్ బడా గణేశుడు.. ఈసారి ‘పంచముఖ సంకటహర మహాగణపతి’గా..




## ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు హైకోర్టులో స్వల్ప ఊరట

**●“ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎందుకు విడుదల చేయలేదు. మీరు బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల నుంచి యాజమాన్యాలు వసూలు చేయొద్దంటే కళాశాలను వారు ఎలా నడుపుతారు? రీయింబర్స్‌మెంట్ కోసం ఎంత బడ్జెట్ కేటాయించారు?పెండింగ్ బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారు?” అని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.**



## అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి పనులను పరిశీలించిన బాలకృష్ణ



# నేను గుంపు మేస్త్రీనే.. నా గుంపులో ఉన్నవారంతా బాగా పనిచేస్తారు

*ఇబ్బందులున్నా.. ఉద్యోగులకు మొదటి తేదీనే జీతం*

*“పీఆర్‌సీ విషయంలో కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం. అందరం అదనంగా మరో గంట కష్టపడి పనిచేద్దాం. ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం అమలులో ఉద్యోగుల శ్రమ, సేవ ఉంది. ఉద్యోగులు అడిగింది చేయొద్దనే ఆలోచన నాలో ఉండదు. కేవలం ఆర్థిక సమస్యల వల్లే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సి వస్తోంది. ఐదేళ్లకోసారి పాలకులు మారినా.. ప్రభుత్వ ఉద్యోగులు మారరు.*



ఫాంహౌస్‌లో ఉన్నవాళ్లకు మూసీ, మెట్రోతో పనిలేదేమో కానీ.. నేను గుంపు మేస్త్రీనే.. అలా అన్నందుకు చాలా మంది అవహేళన చేశారు. అందరూ హేళన చేసినా బాధపడను.. ఈ గుంపంతా నాదే. నా గుంపులో ఉన్నవారంతా బాగా పనిచేస్తుంటారు. కొందరు మేం దొరలమని.. గడీలు ఉన్నాయని గొప్పగా చెప్పుకొంటున్నారు. నాకు మాత్రం రేవంతన్న అని పిలిపించుకోవడమే ఇష్టం. ఇష్టం, ప్రేమ ఉంటేనే.. సీఎంను కూడా అన్నా అని పిలుస్తారు. మూసీని ప్రక్షాళన చేస్తుంటే నా కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. మెట్రోను విస్తరిద్దామని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు.



## హబ్ అండ్ స్పోక్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**● రానున్న ఆరు వారాల్లో దేశవ్యాప్తంగా ఆరు విమానాశ్రయాల్లో హబ్ అండ్ స్పోక్ సేవలు ప్రారంభం కానున్నట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. నేడు వారణాసిలో హబ్ అండ్ స్పోక్ సేవలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.**

## రైతుబంధు విషయంలో మరోసారి దగా

**●కుసుమ్ పథకంలో వేయికోట్ల మోసం**

**●సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి**



# సంపాదకీయం

## పునర్జాగృత కాంగ్రెస్సే ప్రతిపక్ష బలం

భారతీయ సినిమా చరిత్రలో సీక్వెల్స్ అరుదుగా విజయం సాధించాయి. ప్రేక్షకులు సాధారణంగా ఒరిజినల్ హిట్ సినిమాను చూస్తారు, ఆదరిస్తారు. సీక్వెల్ చూడవచ్చేటప్పటికి కొత్తదనం తగ్గిపోతుంది. కథ నిస్సారమైనదిగా అనిపిస్తుంది. ప్రారంభ సినిమాలో పులకింపజేసిన అనుభూతి అంతగా పునరావృతమవదు. ఇటీవల బాక్సాఫీసు రికార్డులు బద్దలు కొట్టిన 'ధురంధర్' అందుకొక మినహాయింపే అయినా చాలా సీక్వెల్స్ మొదటి హిట్ సినిమా మ్యాజిక్‌ను పునః సృష్టించడంలో విఫలమవుతున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీని ఆశ్చర్యకరంగా సవాల్ చేసిన ఇండియా కూటమి.. 2029 సార్వత్రిక ఎన్నికలలోనూ అటువంటి పోటీని సమర్థంగా ఇవ్వగలదా? ఇవ్వగలదనే నమ్మకాన్ని ఇండియా కూటమి 2.0 ఏమాత్రం ఇవ్వలేకపోతోంది. దానికి బదులుగా అంతర్గత నిర్మాణాత్మక ప్రక్షాళనతో దేశ పురాతన రాజకీయ పక్షమైన కాంగ్రెస్‌ను పునశ్శక్తిమంతం చేయవలసిన అవసరమున్నదని చాలామంది భావిస్తున్నారు.మరి గత రెండు సంవత్సరాలలో యమునా నదిలో చాలా నీరు ప్రవహించింది. ప్రధాన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పలు పరాజయాలను మూటగట్టుకున్నది. ఇండియా కూటమికి వెన్నెముకగా నిలిచిన వివిధ ప్రాంతీయ పార్టీలు గణనీయంగా బలహీనపడ్డాయి. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయిన తృణమూల్ కాంగ్రెస్ అంతర్గత తిరుగుబాట్లతో కుదేలయిపోతోంది. మహారాష్ట్రలో శివసేన (యూబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్) చీలిపోయాయి. ఢిల్లీలో అధికారాన్ని కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ తన ప్రాసంగికతను నిలుపుకునేందుకు నానా ప్రయాసలు పడుతోంది. ఇంకా ఇతర రాష్ట్రాలలోని ప్రతిపక్షాలు అధికారం కోసం ఎంతగా పోరాడుతున్నాయో మనుగడను కాపాడుకునేందుకు అంతగా ప్రాకులాడుతున్నాయి. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమై తమ భావి కార్యాచరణ గురించి సమాలోచనలు జరిపాయి. ఉమ్మడి లక్ష్యం, దార్శనికతతో కంటే 2029 లోక్‌సభ ఎన్నికల అనంతరం నరేంద్రమోదీ తిరిగి అధికారానికి రాకుండా నిలువరించాలనే ప్రగాఢ ఆకాంక్షతో మళ్లీ కలగలసిన రాజకీయ శక్తుల సంకీర్ణంగా ఇండియా కూటమి కనిపిస్తోంది.సమస్యేమిటంటే రాజకీయాలు ఎంతగా అంకగణిత వ్యవహారాలో (ఓట్ల వాటా, సీట్ల సంఖ్య తదితరాలు) అంతగా ప్రజలను సమ్మోహనపరిచే సామర్థ్యం, భావోద్వేగ సంబంధాలతో ముడిపడి ఉన్న విషయాలు. సమావేశాలు, సంప్రతింపులతో ఎన్నికల పొత్తులు కుదుర్చుకోవచ్చు. అయితే ఆ పొత్తులలో అవకాశవాదం ఎంతగా ఉన్నదో ఓటర్లు ఇట్టే గ్రహించగలరు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్ పాలన అవినీతిమయమని, బీజేపీతో చాటుమాటు ఒప్పందాలు కుదుర్చుకున్నదని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మరి ఇప్పుడు తృణమూల్, కాంగ్రెస్ నాయకులు ఒకే వేదిక మీద కనిపిస్తున్నారు! కాంగ్రెస్‌కు విరుద్ధంగా ప్రజలకు బీజేపీ ఒక స్పష్టతనిస్తోంది.

ఆ పార్టీ భావజాలంతో మీరు ఏకీభవించకపోవచ్చు, దాని పద్ధతులను మీరు వ్యతిరేకించవచ్చు. అయితే ఆ పార్టీకి నేతృత్వం వహిస్తున్నది ఎవరో ఓటర్లకు తెలుసు, ఆ పార్టీ ఏ లక్ష్యాల కోసం పనిష్టుందో బాగా తెలుసు, అధికారం ఎవరి చేతుల్లో ఉందో కూడా మరీ తెలుసు. వర్తమాన భారత రాజకీయాలలో బీజేపీ ప్రాబల్యం కేవలం నరేంద్ర మోదీకి లభిస్తున్న విశేష ప్రజాదరణ ఫలితం కాదు. ప్రతిపక్షం తరచూ చీలికలు పీలికలై పోతుండడం కూడా అందుకొక కారణం. సదా అంతర్గత జగడాలతో, అనిశ్చిత నాయకత్వాన్ని అందిస్తున్న ప్రతిపక్షం వైపు ఓటర్లు ఎందుకు మొగ్గుచూపుతారు? ఈ వాస్తవం దృష్ట్యా ప్రతిపక్షం తన విధానాలు, తీరుతెన్నులను మౌలికంగా మార్చుకోవల్సిన అవసరం ఉన్నది.ప్రతిపక్షాలు ఎదుర్కొంటున్న సవాలు బహుశా ఇండియా కూటమిని పునరుద్ధరించడం కాకుండా మరింత పాత రాజకీయ శక్తి అయిన కాంగ్రెస్ వ్యవస్థను పునరుజ్జీవింప జేయడమేనని చెప్పవచ్చు. ఇది వర్తమాన రాజకీయ కర్తవ్యం. అదలా ఉంచితే భారత రాజకీయాలకు సంబంధించిన బాగా ఆసక్తికరమైన విశేషం ఈనాటి ప్రాంతీయ పార్టీలలో అనేకం కాంగ్రెస్ విశ్వం నుంచి ప్రభవించినవి కావడమే. మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్, శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ మూలాలు కాంగ్రెస్‌లోనే ఉన్నాయి. ఆ ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ చీలిక వర్గాలు. నాయకత్వ వివాదాలు, రాజకీయ ఆకాంక్షలు, ప్రాంతీయ రాజకీయాల ఒత్తిళ్ల కారణంగా ఆయా ప్రాంతీయ పార్టీల నాయకులు కాంగ్రెస్‌తో తెగతెంపులు చేసుకుని స్వంత పార్టీలను నెలకొలుపుకున్నవారే. అయితే విశాల దృష్టితో చూస్తే వారందరూ ఒకే భావజాల ఆవరణంలో ఉన్నవారే, సందేహం లేదు.ఈ పార్టీలన్నీ తమ నామధేయాలు, రాజకీయ అస్తిత్వాల్లో కాంగ్రెస్ ముద్రను ఎందుకు కొనసాగిస్తున్నాయి? ఇందుకు ఒక కారణమున్నది: అవన్నీ కాంగ్రెస్ గర్భాశయం నుంచి పుట్టినవే. గత నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ కుటుంబం వివిధ ప్రాంతీయ పార్టీలుగా చీలిపోయింది. ఆ క్రమంలో బీజేపీ వ్యతిరేక ఓటు చెల్లాచెదురైపోయింది, విభజితమైపోయింది. మరో బలహీన బీజేపీ వ్యతిరేక కూటమిని నిర్మించడానికి బదులు కాంగ్రెస్ చీలిక వర్గాలను పునరేకీకరించే అవకాశాలను ఎందుకు అన్వేషించకూడదు? ఒక విలీనం లేదా కనీసం పరస్పర అవగాహనతో ఒక వ్యవస్థీకృత రాజకీయశక్తిగా ఏర్పడడం కాంగ్రెస్‌ను పునశ్శక్తిమంతం చేస్తుంది. ఎన్నికలకు కొన్ని నెలల ముందు నానా పార్టీలతో కట్టే కూటమి కంటే పునరుజ్జీవిత కాంగ్రెస్ చాలా మేలు కాదా? ఇదే జరిగితే ప్రతిపక్షాలకు కాంగ్రెస్ ఒక ప్రధాన కేంద్రంగా ప్రభవిస్తుంది. చిన్న చిన్న పార్టీలతో ప్రభావశీలంగా సంప్రతింపులు జరిపేందుకు కాంగ్రెస్‌కు వెసులుబాటు లభిస్తుంది. అటువంటి ఆలోచన నేడు అవాస్తవికమైనదిగా కన్పించవచ్చు. అయితే రాజకీయాలలో అనూహ్య సంభవాలు ఒక సాధారణ సత్యం.గతంలో ఏం జరిగినా, ఇప్పుడు కాంగ్రెస్ కుటుంబం ఇంకా చీలిపోవడాన్ని ఎందుకు అనుమతించాలి? ఏకీకృత కాంగ్రెస్ ఆలోచన సఫలమవ్వాలంటే, తొలుత కాంగ్రెస్ ఆలోచనలు, ఆచరణల్లో మార్పులు రావల్సిన అవసరమున్నది. ప్రాంతీయ పార్టీలు తిరిగి కాంగ్రెస్ ఛత్రం కిందకు రావాలంటే వాటితో అధికారాన్ని, నాయకత్వాన్ని పంచుకోవడానికి కాంగ్రెస్ అంగీకరించాలి. అయితే ఈ విషయంలో బాధ్యత పూర్తిగా కాంగ్రెస్‌కు మాత్రమే ఉన్నదని భావించడం సరికాదు. ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ వ్యక్తిగత అహాలను పక్కన పెట్టి కుటుంబ ఆసక్తులు, స్వల్పకాలిక ప్రయోజనాలకు అతీతంగా ఆలోచించాల్సిన అవసరమున్నది. అన్ని ప్రాంతీయ పక్షాలూ తమ వైయక్తిక ఆకాంక్షలను విశాల జాతీయ రాజకీయ లక్ష్యాలకు లోబరిచినప్పుడు మాత్రమే శక్తిమంతమైన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవిస్తుంది. అప్పుడు మాత్రమే ప్రతిపక్షం.. బీజేపీ వ్యతిరేక శక్తుల సమాహారం స్థాయి నుంచి ఒక సువ్యవస్థిత రాజకీయ ప్రత్యామ్నాయంగా రూపొందగలదు. ఇది మనలను రాహుల్‌గాంధీ వద్దకు తీసుకువస్తుంది. బీజేపీకి ప్రధాన భావజాల సవాల్‌దారుగా రాహుల్ ప్రజల దృష్టిలో ఉన్నారు. గత పది సంవత్సరాలకు పైగా నిరంతర రాజకీయ దాడులను దీటుగా ఎదుర్కొని నిలబడిన రాహుల్ ప్రతిపక్షానికి ఒక పదునైన సైద్ధాంతిక బలాన్ని సమకూర్చడంలో సఫలమయ్యారు. అయితే బీజేపీ వ్యతిరేక భావజాల శక్తిగా ఉండడమే సరిపోదు. ఎందుకని?ఒక వ్యక్తి కేంద్రంగా కాంగ్రెస్‌ను పునర్నిర్మించలేము. కాంగ్రెస్‌కు ఇప్పుడు అనుభవజ్ఞులైన ప్రాంతీయ నాయకులు, యువ నేతలు, సంస్థాగత సామర్థ్యం, విభిన్న రాజకీయ పక్షాలతో సర్దుకుపోయేందుకు మరింత సుముఖత చూపే విశాల వైఖరి చాలా అవసరం. మరీ ముఖ్యంగా అందరినీ కలుపుకుపోగల రాజకీయపక్షంగా వ్యవహరించడంలో తన స్వతస్సిద్ధ సామర్థ్యాన్ని మళ్లీ చూపాలి.2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రతిపక్షాలు ఒక పెద్ద తప్పు చేశాయి. తమ తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరో స్పష్టంగా ప్రకటించకపోవడమే ఆ ఘోర తప్పిదం. ఒక విశ్వసనీయ ఉమ్మడి నాయకత్వ నిర్మాణాన్ని సృష్టించడంలో వైఫల్యానికి అదొక తార్కాణం. ఇటీవలి భారత రాజకీయాలలో ఒక గొప్ప సంభావ్యతగా మిగిలిపోయిన నేత నితీశ్ కుమార్. ఆయన రాజకీయ ప్రస్థానం 'ఒకవేళ అలా

## వెనెజువెలా భూకంపాలు: 32 మంది మృతి.. మోదీ దిగ్భ్రాంతి

వెనెజువెలాలో సంభవించిన వరుస భూకంపాలతో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు 32 మంది ప్రాణాలు కోల్పోగా.. 700 మంది వరకు గాయపడ్డారని తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ వెల్లడించారు. రాజధాని నగరం కరాకస్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో భూకంప తీవ్రత ధాటికి భవనాలు కూలిపోవడంతో.. శిథిలాల కింద అనేక మంది చిక్కుకున్నారు. దాంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు.

**అండగా ఉంటాం: మోదీ**

వెనెజువెలా ప్రకృతి విలయంపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ దేశానికి అండగా ఉంటామని ఎక్స్ వేదికగా వెల్లడించారు.

**తక్షణసాయం చేస్తాం: ట్రంప్**

వెనెజువెలా ప్రజలకు సహాయం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్‌లో పోస్టు పెట్టారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేలా సంసిద్ధంగా ఉండాలని అన్ని ఏజెన్సీలను ఆదేశించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వెనెజువెలా ప్రజలను గొప్ప స్నేహితులుగా అభివర్ణించారు. ఇప్పటికే సహాయక బృందాలను మోహరించామని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రూబియో వెల్లడించారు.

## నేను గుంపు మేస్త్రీనే.. నా గుంపులో ఉన్నవారంతా బాగా పనిచేస్తారు: సీఎం రేవంత్

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే.. అది ఉద్యోగుల వల్లేనని విశ్వసిస్తున్నట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం అమలులో ఉద్యోగుల శ్రమ, సేవ ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే అది కూడా ఉద్యోగుల కృషితోనే అని నమ్ముతానన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల ప్రమాద బీమా పథకానికి 14 బ్యాంకులతో ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకుంది. హైదరాబాద్ రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

ఇబ్బందులున్నా.. ఉద్యోగులకు మొదటి తేదీనే జీతం

"పీఆర్సీ విషయంలో కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం. అందరం అదనంగా మరో గంట కష్టపడి పనిచేద్దాం. ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం అమలులో ఉద్యోగుల శ్రమ, సేవ ఉంది. ఉద్యోగులు అడిగింది చేయొద్దనే ఆలోచన నాలో ఉండదు. కేవలం ఆర్థిక సమస్యల వల్లే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సి వస్తోంది. ఐదేళ్లకోసారి పాలకులు మారినా.. ప్రభుత్వ ఉద్యోగులు మారరు. గతంలో పదేళ్లపాటు పదో తేదీలోపు జీతం వచ్చేది కాదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలను కూడా వాయిదాలుగా ఇచ్చింది. ఆర్థికంగా ఎన్ని ఒడుదొడుకులు ఉన్నా.. నెలలో మొదటి తేదీనే జీతాలు ఇస్తున్నాం. ఉద్యోగులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రారంభించాం. కార్మికుల కుటుంబానికి ఇప్పటికే రూ.కోటి చొప్పున చెక్కులు అందజేశాం.

ఫాంహౌస్‌లో ఉన్నవాళ్లకు మూసీ, మెట్రోతో పనిలేదేమో కానీ..

నేను గుంపు మేస్త్రీనే.. అలా అన్నందుకు చాలా మంది అవహేళన చేశారు. అందరూ హేళన చేసినా బాధపడను.. ఈ గుంపంతా నాదే. నా గుంపులో ఉన్నవారంతా బాగా పనిచేస్తుంటారు. కొందరు మేం దొరలమని.. గడీలు ఉన్నాయని గొప్పగా చెప్పుకొంటున్నారు. నాకు మాత్రం రేవంతన్న అని పిలిపించుకోవడమే ఇష్టం. ఇష్టం, ప్రేమ ఉంటేనే.. సీఎంను కూడా అన్నా అని పిలుస్తారు. మూసీని ప్రక్షాళన చేస్తుంటే నా కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. మెట్రోను విస్తరిద్దామని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. మూసీ నదిని బాగుచేస్తే బాగుపడేదెవరు?మెట్రోను విస్తరిస్తే ఉపయోగం ఎవరికి?ఫాంహౌస్‌లో ఉన్నవాళ్లకు మూసీ, మెట్రోతో పనిలేదేమో కానీ.. పేదలకు అవసరం"అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## వైకాపా కాపులను పావులుగా వాడుకుంటోంది: సోము వీర్రాజు



రాజమహేంద్రవరం: తెలుగుదేశం పార్టీ కాపులకు సముచిత గౌరవం ఇస్తూ రాజకీయంగా అవకాశాలు ఇస్తుంటే.. వైకాపా మాత్రం కాపులను పావులుగా వాడుకుంటోందని భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు ధ్వజమెత్తారు. జగన్ పాలనలో కాపులకు ఏమేర న్యాయం జరిగిందో.. ఎంత గౌరవం దక్కిందో అందరికీ తెలుసని చురకలంటించారు. ప్రతి రాజకీయ అవసరానికి కాపులను వాడుకునే సంప్రదాయాన్ని మానుకోవాలని వీర్రాజు సూచించారు. వైకాపా కాపు నేతలకు ఆ విషయం తెలిసినా.. తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు.

## అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి పనులను పరిశీలించిన బాలకృష్ణ

తుళ్లూరు: అమరావతిలో నిర్మాణంలో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణ పనులను గురువారం సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "హైదరాబాద్‌లో బసవ తారకం ఆస్పత్రి ఇంకా విస్తరణ జరుగుతోంది. అమరావతిలో ఆస్పత్రి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. జులైలో పుట్టింగ్ పనులు మొదలు అవుతాయి. 2028నాటికి మొదటి దశ పనులు పూర్తవుతాయి. నిర్మాణం కోసం వర్కర్లు పగలూ రాత్రి పని చేస్తున్నారు. వర్షాకాలం పనులు కొంత ఆలస్యం అవొచ్చు. ప్రజలకు సేవ చేయాలనే ధ్యేయంతో ఈ ఆస్పత్రి నిర్మిస్తున్నాం" అని అన్నారు.?

## ఖైరతాబాద్ బడా గణేశుడు.. ఈసారి 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా..

హైదరాబాద్: ఖైరతాబాద్ బడా గణేశుడి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు మొదలయ్యాయి. 69 అడుగుల భారీ విగ్రహం నమూనా పోస్టర్‌ను ఉత్సవ కమిటీ ఆవిష్కరించింది. ఈ ఏడాది 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా ఖైరతాబాద్ గణేశుడు దర్శనమివ్వనున్నాడు. విగ్రహానికి ఓ వైపు సోమనాథ్ జ్యోతిర్లింగం, మరోవైపు కాళీమాత విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. సెప్టెంబర్ 14న వినాయక చవితి పండుగ జరగనుంది. ఈ ఏడాదితో ఖైరతాబాద్‌లో బడా గణేశుడి ఉత్సవాలు ప్రారంభమై 72 ఏళ్లు పూర్తికానున్నాయి.

## భారత్‌లో అమెజాన్ భారీ పెట్టుబడులు.. మోదీతో సీఈవో భేటీ

ఆరు నెలల క్రితం దేశంలో 35 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతామని అమెజాన్ వెల్లడించగా..తాజా ప్రకటనతో తమ మొత్తం పెట్టుబడి ప్రణాళికలు 48 బిలియన్ డాలర్లకు (రూ.4.53 లక్షల కోట్లు) చేరాయని అమెజాన్ సీఈవో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా మోదీతో కలిసిన ఫొటోలను పంచుకున్నారు."భారత్‌లో దీర్ఘకాల వాణిజ్యానికి అమెజాన్ కట్టుబడి ఉంది. 2030 నాటికి ఏఐ, క్లౌడ్ సేవలను భారీగా విస్తరించనుంది. ఇందుకోసం 48 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టనున్నాం. 2030 నాటికి 38 లక్షల ఉద్యోగాలను కల్పిస్తాం. 80 బిలియన్ డాలర్ల ఇ-కామర్స్ ఎగుమతులను సృష్టిస్తాం. 1.5 కోట్ల మిలియన్ చిన్న వ్యాపారులకు, 40 లక్షల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఐ ప్రయోజనాలను అందిస్తాం" అని ఆండీ జెస్సీ ఎక్స్ వేదికగా తెలిపారు.

"హైదరాబాద్, ముంబయిలోని ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ల విస్తరణకు ఈ పెట్టుబడులు ఉపయోగించనున్నాం. దీని వల్ల భారత్‌లోని స్టార్టప్‌లు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఏఐ, క్లౌడ్ సేవలను అందిస్తాం" అని అమెజాన్ పేర్కొంది. అమెజాన్ భారీ పెట్టుబడులను మోదీ స్వాగతించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారు. "ఆండీ జెస్సీతో గొప్ప భేటీ జరిగింది. భారత్‌లో అమెజాన్ పెట్టుబడులను స్వాగతిస్తున్నాం. దీంతో యువతకు కొత్త అవకాశాలు ఏర్పడుతాయి. భారత్‌లో పెట్టుబడులకు ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి ఉందని చెప్పడానికి ఇదే నిదర్శనం" అని తెలిపారు.

## గంగ, కావేరి నదులను అనుసంధానిస్తే భారత్ అన్‌స్టాపబుల్: సీఎం చంద్రబాబు

హోస్పేట: నీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని.. వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరముందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రాజెక్టులు బాగుంటేనే భవిష్యత్తు తరాలకు భరోసా ఉంటుందని చెప్పారు. కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్లు ప్రారంభ కార్యక్రమంలో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు.

**తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్లు ప్రారంభోత్సవం: హాజరైన ముగ్గురు సీఎంలు**

"తుంగభద్ర.. మూడు రాష్ట్రాల్లో లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోంది. ఆరు నెలల్లో 33 గేట్లు అమర్చిన అందరినీ అభినందిస్తున్నా. కేంద్ర జలవనరులశాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ముగ్గురు సీఎంలు కలవడం ఓ చరిత్ర. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలకు తుంగభద్ర తాగు, సాగు నీరు ఇచ్చింది. ఈ నది లేకపోతే చాలా సమస్యలు వచ్చేవి. జలవనరుల సంరక్షణ, సమర్థ నీటి నిర్వహణ మనందరి బాధ్యత. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశంలో నదుల అనుసంధానం చేయాల్సిన బాధ్యత ఉంది. గంగ, కావేరి నదులను అనుసంధానం చేస్తే భారత్ అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్తుంది. సీఆర్ పాటిల్‌కు నదులు అనుసంధానం చేసిన అనుభవం ఉంది. జాతీయ ప్రాజెక్టుగా గోదావరి-కావేరిని కేంద్రం అనుసంధానం చేయాలి" అని చంద్రబాబు అన్నారు

ప్రజా దివాన్ తెలుగు దినపత్రిక TGTEL/25/A0827

శుక్రవారం 26-06-2026

# ఈ నెల 28 నుంచి 30వ తేది వరకు పల్స్ పోలియో

- 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలి
- నులి పురుగుల మాత్రలు పకడ్బందీగా పంపిణీ చేయాలి
- ప్రతి మంగళ, శుక్రవారం డ్రై డే నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- పోస్టర్ల ఆవిష్కరణ





రాజన్న సిరిసిల్ల, జూన్ -25 ప్రజా దివాస్

పల్స్ పోలియో, నులిపురుగుల మాత్రలు, సీజనల్ వ్యాధుల సన్నద్ధతపై వైద్య ఆరోగ్య శాఖ వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం ఈ నెల 28 నుంచి 30వ తేది వరకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పల్స్ పోలియో, నులిపురుగుల మాత్రల పంపిణీ, సీజనల్ వ్యాధుల సన్నద్ధతపై వైద్య ఆరోగ్య శాఖ, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీతో కలిసి డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. పల్స్ పోలియో పై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్. అధికారులు ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలు 41,147 మంది పిల్లలు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 393 వాక్సినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, 38 సూపర్ వైజర్లను నియమించామని వెల్లడించారు. 15 మొబైల్ టీంలు ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఎంపీడీఓలు, మెడికల్ అధికారులతో కలిసి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి తమ పరిధిలోని 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వాక్సిన్ వేయించాలని, ఈ విషయమై అన్ని విద్యాలయాలలో ప్రార్ధన సమయంలో, నోటీసు బోర్డులో రాయించాలని, మహిళా సంఘాల సమావేశాల్లో దీనిపై చర్చించాలని సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాల పరిధిలో 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వాక్సిన్ అందేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల పరిధిలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి పిల్లలకు వాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని స్పష్టం చేశారు. నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలి జిల్లాలో ఏడాది నుంచి 19 ఏండ్లలోపు వయసు వారికి నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1,33,695 మందికి జూలై (వచ్చే నెల) 13వ తేదీన వేస్తారని, అదే నెల 20వ తేదీ వరకు ఏడాది నుంచి 19 ఏండ్లలోపు వయసు వారికి అందేలా పకడ్బందీ ప్రణాళిక ప్రకారం పంపిణీ చేయాలని సూచించారు. లక్ష్యాన్ని పూర్తి చేసి.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వారంలో రెండు రోజులు డ్రై డేగా పాటించాలి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డేగా పాటించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డెంగీ వ్యాప్తి చేసే దోమలు నిలువ ఉన్న మంచి నీటిలో పెరుగుతాయని తెలిపారు. వానాకాలం నేపథ్యంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది అన్ని ఇండ్లలో పాత టైర్లు, కూలర్లు, ఇతర పాత్రలు, ఇంట్లో, ఇంటి ఆవరణలో నీరు నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. నిలువ నీటిని తొలగించాలని తెలిపారు. ఫాగింగ్ యంత్రాలు పూర్తి స్థాయిలో వినియోగించాలని, క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలలో పారిశుధ్య పనులు చేయించాలని, ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, దీంతో అన్ని వ్యాధులు దూరం అవుతాయని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా,లోకేష్, వైద్యులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా, వినియోగ నిర్మూలనే లక్ష్యంగా నార్కోటిక్ జాగిలాలతో విస్తృత తనిఖీలు.

రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 25 ప్రజా దివాస్






యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలో ఈరోజు నార్కోటిక్ డాగ్ సహాయంతో కిరాణా దుకాణాలు, పాన్ షాప్‌లు, బస్టాండ్ , విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ....జిల్లాలో గంజాయి సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అందులో భాగంగా పాన్ షాప్‌లు, కిరాణా దుకాణాలు, బస్టాండ్‌లు వంటి ప్రజా రద్దీ ప్రాంతాల్లో నార్కోటిక్ జాగిలాల సహాయంతో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, వాటి దుష్పరిణామాలపై ప్రజలు, విద్యార్థులు, యువతలో అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ 8712671111 కు లేదా సమీప పోలీస్ అధికారులకు తెలియజేయండి. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## "సర్" ప్రక్రియతో ఓటు హక్కును కాపాడుకోవాలి: పొలాస నరేందర్ ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు.. 'సర్' ప్రక్రియలో భాగస్వాములు కండి: బీసీ సంఘాల పిలుపు

వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 25



ప్రజాస్వామ్య దేశంలో వజ్రాయుధం లాంటి ఓటు హక్కును అర్హులైన ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని, నేటి నుంచి ప్రారంభమైన "సర్" (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో అందరూ చురుగ్గా భాగస్వాములు కావాలని ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ పొలాస నరేందర్ పిలుపునిచ్చారు. ఓటు అనేది ప్రజాస్వామ్యాన్ని బ్రతికించే ప్రాణవాయువు అని, ఓటర్లే ఈ వ్యవస్థకు అసలైన యజమానులని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో నేటి నుంచి జులై 24 వరకు బూత్ లెవల్ అధికారులు (బీూా) ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను సేకరిస్తారని ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మరణించిన వారి పేర్లు, రెండు చోట్ల ఉన్న ఓట్లు, మరియు బోగస్ ఓట్లను తొలగించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా, అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, మరియు స్థల మార్పిడి వంటి మార్పులు చేపడతారని వివరించారు. ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా జరిగేలా బీసీ సంఘాలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి సహకరించాలని నరేందర్ కోరారు. నిర్లక్ష్యంగా ఉంటే అర్హులైన వారి ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని, బోగస్ ఓట్లు నమోదయ్యే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, బోగస్ ఓట్లను అరికట్టేలా బీసీ సాధికారిత సంఘాలు నిరంతరం కృషి చేయాలన్నారు. ముఖ్యంగా నేటి యువతరానికి ఓటు విలువను తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఓటర్లంతా తమ వివరాలను జాబితాలో సరిచూసుకోవాలని, సవరణలకు అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకుని బీఎల్‌ఓలకు సహకరించాలని కోరారు. గడువు తేదీలను పాటిస్తూ మార్పులు, చేర్పుల కోసం తక్షణమే దరఖాస్తు చేసుకుని, తమ పవిత్రమైన ఓటు హక్కును కాపాడుకోవాలని పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

## పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 25





పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న సామూహిక ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ అర్బన్ మండలం చింతల్టన, గ్రామంలో ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..

# ఓటర్లు ఉన్న ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వాలి

- ఫారాలు నింపడంలో బూత్ లెవెల్ అధికారులు సహకరించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రం పరిధిలో పరిశీలన





రాజన్న సిరిసిల్ల, జూన్ -25 ప్రజా దివాస్

ఓటర్లు ఉన్న ప్రతి ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎస్ఐఆర్ లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 71 వ పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ లెవల్ అధికారి ఎన్యూమరేషన్ ఫారాలు గురువారం పంపిణీ చేస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకున్న పలువురితో మాట్లాడారు. ఎన్యూమరేషన్ ఫారంలో అన్ని వివరాలు నింపాలని, ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫొటో బీఎల్ఓలకు ఇవ్వాలని సూచించారు. ఈ నెల 30 వ తేదీ వరకు తమ పరిధిలో ఓటర్ జాబితాలో ఉన్న వారందరికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని ఆదేశించారు. జూలై 24వ తేదీలోగా తీసుకోవాలని సూచించారు. ఓటర్లు ఫారాలు నింపడంలో సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పరిశీలనలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ సుజాత తదితరులు ఉన్నారు.

## ముస్తాబాద్ ఇంచార్జ్ ఎం ఈ ఓ గా అంబటి రవీందర్ బాధ్యతలు స్వీకరణ

ముస్తాబాద్/జూన్ 25 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల విద్యాధికారి కార్యాలయంలో ఇన్చార్జి మండల విద్యాధికారి గా అంబటి రవీందర్ బాధ్యతలు స్వీకరణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి విద్యార్థుల సంఖ్య పెంచడానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు,అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా ఎం ఆర్ సి సిబ్బంది పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు సి ఆర్ పి లు అభినందనలు తెలిపారు.

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక
శుక్రవారం 26-06-2026

## ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చింతల్టన గ్రామంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) అవగాహన సమావేశం

వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 25





ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు వేములవాడ అర్బన్ మండలం చింతల్టన గ్రామంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) నిర్వహించిన అవగాహన సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంలో 2002లో చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తరహాలోనే ప్రస్తుతం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు...ప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని తెలిపారు..ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్ఏలు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే, సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు..గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు, విదేశాల్లో చదువుకుంటున్న వారి వివరాలను కుటుంబ సభ్యులు బీఎల్ఏలకు అందించాలని చెప్పారు. అవసరమైతే కుటుంబ సభ్యులు అఫిడవిట్ రూపంలో సంబంధిత అధికారులకు వివరాలు సమర్పించాలని తెలిపారు.నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే అన్ని గ్రామాల్లో డప్పు చాటింపు, మైక్ ప్రకటనల ద్వారా ఓటరు జాబితా సవరణపై అవగాహన కల్పిస్తున్నామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. అనేక గ్రామాల్లో ఇప్పటికే 80 శాతానికి పైగా ఓటరు మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. ఇటీవల నియోజకవర్గ స్థాయిలో బీఎల్ఏలకు శిక్షణ శిబిరాలు కూడా నిర్వహించామని చెప్పారు.ఈ సందర్భంగా బీజేపీ ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బీజేపీకి నచ్చని వారి ఓట్లను లక్షల సంఖ్యలో తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణలో కూడా సుమారు 80 లక్షల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా తమ ఓటు జాబితాలో ఉందో లేదో వెంటనే తనిఖీ చేసుకోవాలని, ఓటు హక్కును కాపాడుకోవాలని విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## వేములవాడ రూరల్: మాదకద్రవ్యాలపై హన్మాజీపేట విద్యార్థిని బుర్ర తపస్వి అద్భుత ప్రసంగం.ప్రత్యేకంగా అభినందించిన వేములవాడ డిఎస్పి శ్రీనివాసులు

వేములవాడ / ప్రజాదివాస్ జూన్ 25




వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ సదస్సులో తొమ్మిదో తరగతి విద్యార్థిని బుర్ర తపస్వి మాదకద్రవ్యాల నివారణపై గురువారం నిర్వహించిన కార్యక్రమంలో అద్భుతంగా ప్రసంగించింది. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ.. డ్రగ్స్ మహమ్మారి యువత భవిష్యత్తును చీకట్లోకి నెట్టేస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది. క్షణకాలం పాటు ఇచ్చే కిక్ కోసం అలవాటు పడే ఈ వ్యసనం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పూర్తిగా క్షీణించిపోతుందని, మెదడు పనితీరు మందగించి జ్ఞాపకశక్తి దెబ్బతింటుందని తెలిపింది. ఒక వ్యక్తి డ్రగ్స్‌కు బానిసలైతే కేవలం ఆ వ్యక్తి మాత్రమే కాకుండా, వారి నమ్ముకున్న కుటుంబం రోడ్డున పడుతుందని, సమాజంలో గౌరవాన్ని కోల్పోతారని వివరించింది. చదువుకోవాల్సిన వయసులో ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని తోటి విద్యార్థులకు పిలుపునిచ్చింది. ఆమె ప్రసంగించిన తీరుకు, మాదకద్రవ్యాలపై ఉన్న అవగాహనకు ముగ్ధులైన వేములవాడ డిఎస్పి శ్రీనివాసులు విద్యార్థిని బుర్ర తపస్విని ప్రత్యేకంగా అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ వెంకటరాజం, అధ్యాపక బృందం, గ్రామ ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హన్మాజీపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ సదస్సువిద్యార్థులకు దిశానిర్దేశం చేసిన వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు

వేములవాడ/ ప్రజాదివాస్ జూన్ 25







పాఠశాల ఆవరణలో భారీ మానవహారం.. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల ప్రతిజ్ఞ ఆకట్టుకున్న పోస్టర్ పెయింటింగ్స్ ప్రదర్శన డ్రగ్స్ సమాచారముంటే తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ 8712671111 కు తెలపండి వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్ (మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలు) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ గారి ప్రత్యేక ఆదేశాల మేరకు, మత్తు పదార్థాల వల్ల సమాజానికి జరుగుతున్న నష్టాలపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థి లోకంలో విస్తృత చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ విశేష కార్యక్రమానికి వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పాఠశాల ప్రాంగణంలోనే విద్యార్థులందరినీ ఒకచోట చేర్చి భారీ మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా ఏకతాటిపై నిలిచి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకై గట్టిగా యాంటీ-డ్రగ్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలోనే విద్యార్థులు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను కళ్లకు కడుతూ వినూత్న రీతిలో ప్రదర్శించిన సామాజిక నాటికలు అక్కడికి వచ్చిన వారిని ఎంతగానో ఆలోచింపజేశాయి. అదేవిధంగా డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను ఎలా చిదిమేస్తుందో వివరిస్తూ విద్యార్థులు వేసిన పోస్టర్ పెయింటింగ్స్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.ఈ అవగాహన సదస్సులో వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగించారు. విద్యార్థులు, యువత దేశానికి అత్యంత కీలకమైన సంపద అని, దేశ ప్రగతి వారి చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. అలాంటి బంగారు భవిష్యత్తు ఉన్న యువత, కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల బారిన పడి తమ జీవితాలను అంధకారం చేసుకోవద్దని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి వంటి అలవాట్ల వల్ల శారీరక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా మానసిక సమతుల్యత దెబ్బతింటుందని, దీనివల్ల చదువుపై శ్రద్ధ తగ్గి, కెరీర్ నాశనమై చివరికి కన్నతల్లిదండ్రులను, కుటుంబాలను రోడ్డున పడేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. చదువుకునే వయసులో విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్యాల సాధన కోసమే నిరంతరం శ్రమించాలని అన్నారు.సమాజంలో ఎదురయ్యే చెడు స్నేహితుల ప్రభావం, సామాజిక ఒత్తిళ్లకు లోనై చాలామంది యువకులు ఇటువైపు మళు ్లతున్నారని, కాబట్టి ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా గట్టి మానసిక ధైర్యాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం, రవాణా, విక్రయాలకు పాల్పడితే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం ఎలాంటి కఠినమైన జైలు శిక్షలు ఉంటాయో, చట్టపరమైన కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఎలా కోల్పోతారో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కేవలం విద్యార్థులే కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా నిరంతరం పిల్లల ప్రవర్తనను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమాజంలో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ నంబర్ 8712671111 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరాజం మాట్లాడుతూ యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపడానికి గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు యువత బాగుండాలనే తపనతో పోలీస్ శాఖ ఈ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని, వీటికి ప్రజల నుండి పూర్తి సహకారం అందాలని కోరారు. ఈ విస్తృత అవగాహన సదస్సులో హనుమాజీపేట గ్రామ సర్పంచ్ జంకె మధు, ఉప సర్పంచ్ అవునూరి శంకరవ్వ శంకరయ్య, వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రావు , ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, సతీష్, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొని పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి.

- యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్‌లో అవగాహన ర్యాలీ, నాటికలు, పోస్టర్ పెయింటింగ్‌లతో చైతన్యం.
- సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.

రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 25 ప్రజా దివాస్






యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు శాంతినగర్ నుండి గాంధీ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ చౌరస్తా వద్ద విద్యార్థులు మాదకద్రవ్యాల దుష్పరిణామాలను వివరిస్తూ నాటికలు ప్రదర్శించారు.అలాగే పోస్టర్ పెయింటింగ్ కార్యక్రమంలో పాల్గొని, హ్యూమన్ చైన్ ఏర్పాటు చేసి యాంటీ-డ్రగ్ ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు.విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలపై విద్యార్థులకు , ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలకు సంబంధించిన చట్టపరమైన శిక్షలను వివరించారు.చెడు స్నేహితుల ప్రభావం, సామాజిక ఒత్తిళ్లు యువతను డ్రగ్స్ వైపు మళ్లించే ప్రమాదం ఉందని, వాటికి దూరంగా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.మాదకద్రవ్యాల వినియోగం విద్య, భవిష్యత్ కెరీర్, కుటుంబం మరియు సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంటూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే తెలంగాణ చఈగల్ చఫోర్స్ చహెల్ప్‌లైన్ 8712671111 కు లేదా సమీప పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

- వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

రాజన్న సిరిసిల్ల, జూన్ -25 ప్రజా దివాస్





సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఔట్ పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్, మందులు ఇచ్చే గది, ఇన్ పేషెంట్ వార్డు పరిశీలించి.. రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తి చేయాలని, గర్భిణులకు క్రమం తప్పకుండా అన్ని పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.

## పోస్ట్ ఆఫీస్ అధికారి మోసం... పోస్టల్ అకౌంట్ లో నుండి 2లక్షల మాయం

జూన్ -25 ప్రజా దివాస్




మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల పోస్ట్ ఆఫీసులో అత్యంత దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. అభాగ్యురాలికి దాతలు అందించిన ఆర్థిక సాయాన్ని పోస్టల్ బ్యాంకులో పొదుపు చేస్తే.. బాధ్యతవహించాల్సిన పోస్ట్ మాస్టరే ఆ సొమ్మును కాజేసాడు. కొత్తగూడకు చెందిన సందీప్ అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన భార్య రచన తన పసిబిడ్డతో ఒంటరిగా జీవిస్తోంది. ఆ కుటుంబం పరిస్థితిని చూసి చలించిన దాతలు, రచన కోసం సుమారు రూ. 2 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని ఆమె కొత్తగూడ పోస్ట్ ఆఫీసులో భద్రపరుచుకుంది. అప్పటి బ్రాంచ్ మేనేజర్ రమేష్, రచనకు తెలియకుండానే ఆ సొమ్మును 27-12-2025 లో డ్రా చేసి కాజేశాడు. ఆ తర్వాత బదిలీపై అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.?బయటపడిన నిజం.. స్థానికుల ఆగ్రహం.. రాజీకి ప్రయత్నాలు..! ఇటీవల తన ఖాతాలో నగదు లేదని గ్రహించిన బాధితురాలు రచన ఒక్కసారిగా షాక్కు గురైంది. తన పసిబిడ్డ భవిష్యత్తు కోసం దాచుకున్న డబ్బు మాయం కావడంతో ఆమె కన్నీరుమున్నీరవుతోంది. విషయం బయటకు పొక్కడంతో, నిందితుడు రమేష్ తన బంధువుల ద్వారా బాధితురాలికి ఫోన్లు చేయిస్తున్నాడు.

## ప్రజలందరూ సర్ లో తప్పక పాల్గొనండి

- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపు
- కంది మండలం ఏద్దుమైలారం లో సర్ ప్రక్రియ ను పరిశీలించిన నిర్మలా జగ్గారెడ్డి

జూన్ -25 ప్రజా దివాస్



ప్రజలందరూ సర్ ప్రక్రియ లో తప్పనిసరిగా పాల్గొనాలని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కంది మండలం ఏద్దుమైలారం గ్రామం లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు అత్యంత విలువైనదని, తమ ఓటును కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ సర్ ప్రకియ లో పాల్గొనాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ఇదే తొలిసారి కాదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది ఎనిమిదోసారి జరుగుతున్న సవరణ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్ , కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోగులయ్య , ఏద్దు మైలారం సర్పంచ్ చంద్రయ్య, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి , నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 25వ వార్డులో ఓటర్ల సవరణ పత్రాల పంపిణీ

ఓటర్ల సమగ్ర సవరణను సద్వినియోగం చేసుకోవాలి: కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ

వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 25



వేములవాడ పట్టణంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (గా×=) కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా గురువారం పట్టణంలోని 25వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రజలకు ఓటర్ ఎన్యూమరేషన్ ఫారాలను (పరిశీలన పత్రాలను) అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బాలకృష్ణ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా, అలాగే ఓటర్ల జాబితాలో తప్పుల సవరణకు ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ పత్రాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో నిధులు గోల్ మాల్

- రూ 17 లక్షల నిధులు పక్కదారి
- తుంగలో తొక్కిన నిబంధనలు

జూన్ -25 ప్రజా దివాస్



పెనుబల్లి మండలం లంక సాగర్ గురుకుల పాఠశాలలో కొద్ది రోజులుగా పీఎం శ్రీ నిధులు గోల్మాల్ అయినట్టు ప్రచారం సాగుతోంది అందులో భాగంగా గురువారం జిల్లాకు సంబంధించి జిల్లా ఫైనాన్స్ అండ్ అకౌంట్ ఆఫీసర్ విచారణ ప్రారంభించారు గత వారం రోజులుగా సోషల్ మీడియాలో సుమారు 30 లక్షల నిధులు పక్కదారి మల్లయని ప్రచారం జరిగింది కేంద్రం నుంచి ప్రతి సంవత్సరం ప్రతి లక్షల నిధులు పీఎం శ్రీ పథకం ద్వారా లంక సాగర్ లోని గురుకుల పాఠశాలకు నిధుల విడుదల జరుగుతుంది . 2024 25 20 25 26 సంవత్సరానికి గాను విడుదలైన 20 లక్షల నిధుల్లో అవినీతి జరిగిందని జిల్లా అధికారులకు ఫిర్యాదు వెళ్లింది అందులో భాగంగా విచారణ అధికారులు సైతం 2024 25 లో ఆరు లక్షల రూపాయలు నిధులు పక్కదారి మల్లినట్టు అధికారుల సైతం గుర్తించి విచారణ ప్రారంభించారు అట్టి నిధులను సంబంధంలేని పనులకు అవసరాలకు నిధులు పక్కదారి పట్టించినట్లు అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇట్టి నిధులు జిల్లా అధికారుల ఖాతాల్లోకి( ప్రభుత్వ ఖాతా) విడుదల అయితే అక్కడ నుండి స్థానిక గురుకుల పాఠశాలలో ఉండే సొసైటీలోకి నిధులు మల్లింపు జరిగి అక్కడనుండి స్థానిక ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ఇద్దరీ అనుమతుల తోటి ( జాయింట్ చెక్కు) నిధుల ఖర్చులు జరుగుతాయని ఆ శాఖలోని కొందరు తెలిపారు2024 25, 2025 26 లో జరిగిన 17 లక్షల నిధులు ఎందుకు ఖర్చు పెట్టారు ఎలా ఖర్చు పెట్టారు అందుకు సంబంధించిన బిల్లులు అనుమతులు పొందారు అక్రమ మార్గంలో నిధులు మళ్లింపు జరిగిందా అనేది ఈ విచారణలో తేలవలసి ఉంది ఈ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే మెనూలో సైతం అనేక అవకతవకలు జరిగినట్టు కొందరు విద్యార్థులు సిబ్బంది సైతం భయాందోళన మధ్య వ్యక్తం చేస్తూ మేము చెప్పామని బయట ఎక్కడ చెప్పొద్దని బతిమిలాడుతూ వేడుకుంటున్నారు జూన్ 15న పాఠశాల ప్రారంభమైతే నేటికీ పది రోజులు ఆ పాఠశాలలో మొత్తం విద్యార్థులు 640 మంది ఉన్నారు అంటే ప్రతినిత్యం ఒక్కొక్క విద్యార్థికి భోజనంలో ఒక్కొక్క గుడ్డును విద్యార్థినికి అందించాలి కానీ గత 8 రోజుల నుండి గుడ్లు మెనూ ప్రకారం అందించటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి వారంలో అందించే మాంసాహారం లో సైతం అనేక విమర్శలు వినిపిస్తున్నాయి వైస్ ప్రిన్సిపల్ నియామకంలో సైతం నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని ఆరోపణలు అనేకం ఉన్నాయి ఇంకా అనేక రకమైన చెల్లింపులు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని విమర్శలు ఉన్నాయి పీఎం శ్రీ నిధులు మాత్రం కాకుండా సొసైటీ నిధుల పైన సమగ్ర విచారణ జరిగి నిధుల దుర్వినియోగం జరిపిన ఉద్యోగులపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

# ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు విధిగా పాల్గొనాలి

- డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల
- పాత పాల్వంచ 46వ డివిజన్ లో సర్ ప్రోగ్రాంలో పాల్గొన్న కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి

జూన్ -25 ప్రజా దివాస్




ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా, విధిగా పాల్గొనాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం నుండి ఓటర్ ఎన్యూమరేషన్ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం కార్పొరేషన్ పాత పాల్వంచ 46వ డివిజన్, 78వ పోలింగ్ కేంద్రం పరిధిలో కొత్వాల తోపాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవిలు పాల్గొని, ప్రజలకు ఓట్ల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సర్ కార్యక్రమంలో ముందుగా బీ ఎల్ ఓ లు ప్రతి ఓటరు వద్దకు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారం ను, కొత్త ఓట్ల కోసం ఫారం-6 ను పంపిణి చేస్తారన్నారు. ఒక్కొక్క ఇంటికి మూడు సార్లు వెళ్లి, ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారన్నారు. దీనికి జులై 24 తేదీ వరకు గడువు ఇస్తారని కొత్వాలఅన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువ శాతం నిరక్షరాస్యులుగా ఉండటం వలన, వారికి సర్ ప్రోగ్రాంపై అవగాహనా కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు గుర్తింపు లేకపోతె సంక్షేమ పథకాలు పొందేందుకు అనర్హులవుతారని, అందుకే విధిగా ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, 47వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జి వాసుమల్ల సుందర్ రావు, ప్రముఖ కవి శిరంశెట్టి కాంతారావు, బీ ఎల్ ఓ రచ్చా వరుణ్, వార్డు ఆఫీసర్ దామెర్ల నరేష్, బీ ఎల్ ఏ లు ఎస్ కె ఖాజామియా, మసనం శరత్, సయ్యద్ యాకూబ్, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, గంధమల్ల రాజయ్య, బూసి శ్రీను, యాటా నాని, తదితరులు పాల్గొన్నారు.

# జులై 1 కల్లా ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తి చేయాలి,

- ఫారాలను నింపే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

జూన్ -25 ప్రజా దివాస్



ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం వనపర్తి జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా జిల్లా కలెక్టర్ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ కాలనీ (29వార్డు), పెబ్బేరు మున్సిపాలిటీ రెండో వార్డులో, బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓలు) ద్వారా జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, అవగాహన కల్పిస్తున్న తీరును పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. జూలై 1వ తేదీలోపు జిల్లాలో ఫారాల పంపిణీ ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేసే సమయంలో ఓటర్లకు వాటిని పూరించే విధానాన్ని కూడా బీఎల్ఓలు తెలియజేయాలన్నారు. ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను పూరించిన తర్వాత తిరిగి సేకరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు కూడా బీ ఎల్ ఓ లతో సమన్వయము చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, పెబ్బేరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ప్రమోదిని, వైస్ ఛైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి,ఎన్నికల శాఖ అధికారులు,మున్సిపల్ అధికారులు, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్


జూన్ -25 ప్రజా దివాస్



వర్ధన్నపేట నియోజకవర్గం లోని రాయపర్తి మండలం గట్టికళ్ళు గ్రామానికి చెందిన చిర్ర యాక సాయిలు గౌడ్ ప్రమాదవషాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడటం జరిగింది. ఇది గమనించిన తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హన్మకొండ కు ఓ ప్రవేట్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఈ ప్రమాదంలో యాక సాయిలు గౌడ్ కు ఛాతి తో పాటు కుడి ప్రక్క ఎముకలు విరిగినట్లు హాస్పిటల్ వైద్యులు తెలిపారు. హాస్పిటల్ చికిత్స పొందుతున్న యాక సాయిలు గౌడ్ ను గురువారం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, నాయకులు ముంజాల రమేష్ గౌడ్, బూడిద శ్రీనివాస్ గౌడ్ లు పరామర్శించడం జరిగింది. నిరుపేద గీత కార్మికుడైన యక సాయిలు గౌడ్ కు ప్రభుత్వం హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# గుండ్ల చెరువు ఎఫ్‌టీఎల్‌లో అక్రమ మట్టి కట్టలు తొలగించాలి

**- రైతులు, కాలనీవాసులను ముంపు నుంచి కాపాడాలని తహసీల్దార్‌కు వినతి**



జూన్ -25 ప్రజా దివాస్

హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డుకు దిగువన ఉన్న గుండ్ల చెరువు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలో అక్రమంగా పోసిన మట్టి కట్టలను వెంటనే తొలగించి రైతులు, కాలనీవాసులను ముంపు బారిన పడకుండా కాపాడాలని ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ఆధ్వర్యంలో గంగపుత్ర, ప్రజా సంఘాల నాయకులు తహసీల్దార్ జక్కని నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ, చెరువుకు ఆనుకుని ఉన్న కొందరు భూస్వాములు వాల్టా చట్టానికి విరుద్ధంగా చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో మట్టిని నింపి రహదారుల మాదిరిగా కట్టలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. దీంతో వర్షాకాలంలో నీటి సహజ ప్రవాహానికి ఆటంకం ఏర్పడి రోడ్డుకు ఆనుకుని ఉన్న పలు కాలనీలు తరచూ ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా చెరువులో నీరు పూర్తిస్థాయిలో నిల్వ కాకముందే మత్తడి పై నుంచి ఆయకట్టు భూముల్లోకి ప్రవహిస్తోందని, దీంతో పంటలు దెబ్బతినడంతో పాటు భూములు కోతకు గురై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితులకు చెరువు ఎఫ్‌టీఎల్‌లో అక్రమంగా పోసిన మట్టి కట్టలే ప్రధాన కారణమని అన్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు సుమారు 15 రోజుల క్రితం కలెక్టర్ ఆదేశాల మేరకు డీఆర్ఓ, ఆర్డీఓ, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ చెరువును పరిశీలించి కొన్ని చర్యలు చేపట్టినప్పటికీ, ఎఫ్‌టీఎల్‌లో ఉన్న అక్రమ మట్టి కట్టలను మాత్రం తొలగించలేదని సమ్మయ్య విమర్శించారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి చెరువు ఉనికికే ముప్పుగా మారిన నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం వెనుక అధికారుల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. చర్యలు లేకుంటే కలెక్టర్, సీఎం పేషీకి ఫిర్యాదు గుండ్ల చెరువులో అక్రమంగా పోసిన మట్టి కట్టలను వెంటనే తొలగించకపోతే భవిష్యత్తులో చెరువు కట్టకే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని సమ్మయ్య హెచ్చరించారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో జిల్లా కలెక్టర్‌తో పాటు సీఎం పేషీలో కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి సమ్మయ్య, ఎంపీటీ శంకర్, ముషం తిరుపతి, ఎర్ర సంజీవ్, రొంటాల దేవదాస్, బొడ్డు రాజు తదితర ముదిరాజ్, గంగపుత్ర, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు విజ్ఞప్తి ఓట్లు నమోదు కార్యక్రమం

జూన్ -25 ప్రజా దివాస్

ఓట్లు తొలగించే కార్యక్రమం జూన్ 25న మొదలైంది అని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈరోజు సారపాక ముత్యాలంపేట ప్రాంతంలో ఓట్లుని చేర్పించే కార్యక్రమంలో సర్ మొదలైంది బూతు ఏజెంట్లుగా ఉన్న బత్తుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు వైబుల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు జాగ్రత్తగా ఓట్లు నమోదు ప్రజలు ఇళ్ల దగ్గరుండి చేర్పించుకోవాలని అదేవిధంగా గతంలో మిము ఓట్లు వేశాము మా ఓట్లు ఎటు పోవులే అనే దిమాగా ఎవరైనా ఉంటే వారి అమాయకతనానికి నిదర్శనం అని అన్నారు గతంలో చేసిన వారు ఓట్లు పోతున్నాయి ఏయిని వారు ఓట్లు కూడా పోయే పరిస్థితి ఈ సర్వేలో ఉందని అన్నారు 2002 ఉన్న ఓట్లను బట్టి ఈ సర్వే జరుగుతుందని ఇప్పుడు నమోదు చేయించుకోకపోతే మళ్లీ 24 సంవత్సరాలు దాకా ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి ఉందని ఈ సంవత్సరం పుట్టిన పిల్లవాడికి తన ఓటు హక్కు వచ్చేవరకు మళ్లీ సర్వే చేయరని ఓట్లు నమోదు చేయరని అందుకోసం గ్రామాలలో మండల వ్యాప్తంగా ప్రజలందరూ జాగ్రత్తగా ఓట్లు ని తొలగించుకోకుండా చేర్పించాలి ఆ రకంగా బూతు ఏజెంట్లు గ్రామ ప్రజలకు అండగా నిలబడాలి డబల్ ఓట్లు ఉన్నవాటిని తొలగించాల్సిందే వారు ఉండ ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి ఓటు వెళితే వారు ఉన్న ప్రాంతంలో నమోదు అయ్యేవిధంగా చేపించుకోవాలి మరణించిన వారి ఓట్లు తొలగించాలి కానీ మన భారతదేశంలో ప్రతి పౌరుడికి ఏ ప్రాంతంలో అయినా బతికే హక్కు ఉంది కాబట్టి ఓటు ఇక్కడ ఉన్న వారందరికీ ఓట్లు కల్పించాల్సిన బాధ్యత బిఎల్లో వారి పైన ఉందని ప్రభుత్వం కూడా ఓట్లు



తొలగించకుండా చూడాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పైన ఉందని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఓట్లు నమోదు కార్యక్రమంలో సర్ వసంత మే డే కాలనీ ముత్యాలంపేట రిక్షా కాలనీ ఈ ప్రాంతాన్ని ఓట్లు నమోదు చేర్పింపు తొలగించే వాటిపైన జూన్ 25 నుండి జూలై 24 వరకు నడుస్తుంది అందుకు జాగ్రత్తగా ప్రజలు ఓటును హక్కుని కోల్పోకుండా చేర్పించాలని కోరుతున్నాం

1

# జమ్ములమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నమస్తే ఇందుకు పెబ్బేర్ జూన్25

పెబ్బేరు మండలం రామాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన జమ్ములమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే గ్రామ దేవతల పండుగలు గ్రామ ప్రజల మధ్యన ఉన్న ఐక్యతను చాటుతాయన్నారు. జమ్ములమ్మ అమ్మవారి కృపవలన రామాపురం గ్రామం తో పాటు నియోజకవర్గ మొత్తం శ్యామలంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పెబ్బేరు మున్సిపాలిటీలో 12వ వార్డులో రూ. 7 లక్షల





50 వేల రూపాయలతో నిర్మించిన పీర్ల చావిడని గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్య మాట్లాడుతూ పీర్ల చావిడిని నూతనంగా ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కులమతల కచ్చితంగా పార్టీలకతీతంగా నిర్వహించుకునే మొహరం పండుగ సందర్భంగా ఈ పీర్ల చావిని ప్రారంభించడం తనకెంతో ఆనందదాయకంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు యాపర్ల రామిరెడ్డి, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, నాయకులు, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా తప్పులులేకుండా ఉండాలి: తోర్తి అరవింద్

**- ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో ఇంటింటి ప్రచారం పరిశీలన**



జూన్ -25 ప్రజా దివాస్

ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తోర్తి అరవింద్ గురువారం 8వ డివిజన్‌లోని 136వ బూత్‌ను సందర్శించి ఇంటింటి ప్రచారాన్ని పరిశీలించారు. బూత్ లెవల్ ఆఫీసర్‌తో కలిసి ఇంటింటికి వెళ్లిన ఆయన ఓటరు నమోదు, సవరణ ప్రక్రియ తీరును పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని సూచించారు. బీఎల్ఓలు ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా సేకరించి, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజలు కూడా ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో నింపి సమర్పించాలని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్య పరిరక్షణకు కీలకమని, ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ ధృవీకరించుకోవాలని తెలిపారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం విజయవంతానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఆఫీసర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సర్‌లో తప్పక పాల్గొనండి

**- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపు**
**- కంది మండలం ఏద్దుమైలారం లో సర్ ప్రక్రియ ను పరిశీలించిన నిర్మలా జగ్గారెడ్డి**




జూన్ -25 ప్రజా దివాస్

ప్రజలందరూ సర్ ప్రక్రియ లో తప్పనిసరిగా పాల్గొనాలని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కంది మండలం ఏద్దుమైలారం గ్రామం లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు అత్యంత విలువైనదని, తమ ఓటును కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ సర్ ప్రకియ లో పాల్గొనాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ఇదే తొలిసారి కాదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది ఎనిమిదోసారి జరుగుతున్న సవరణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్ , కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోగులయ్య , ఏద్దు మైలారం సర్పంచ్ చంద్రయ్య, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి , నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ పోరాటానికి సన్నద్ధం.. ఉప్పల్‌కు ఉద్యమకారులు తరలిరండి

**- తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ భోగే పద్మ**

జూన్ -25 ప్రజా దివాస్




తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జులై 2న హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించనున్న భూ పోరాట కార్యక్రమానికి సంబంధించి కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల్లో పోస్టర్ విడుదల కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు భారీ సంఖ్యలో ఉప్పల్‌కు చేరుకుని భూ పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా బాధ్యులు గుంజపాడు హరి ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ భోగే పద్మ, కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల టీఆర్ఎస్ ఇన్‌చార్జి బొడిగె పరశురాం గౌడ్ పాల్గొన్నారు. అలాగే భోగే రాజేశ్వరి, దేవా అనుసరి, దుస్స రవీందర్, పోతు కనకయ్య, అవదుర్తి కళావతి, నాగవల్లి నిర్మల, చామనపల్లి చంద్రశేఖర్, అవదుర్తి శ్రవణ్, ప్రేమ్ సాగర్, అంతగిరి సంపత్, అంతగిరి పద్మతో పాటు పలువురు తెలంగాణ ఉద్యమకారులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఓటు వెరిఫికేషన్ లో ప్రతి ఒక్క ఓటరు గమనించవలసిన ముఖ్య విషయం.

జూన్ -25 ప్రజా దివాస్



అందోల్ నియోజకవర్గం. ప్రతీ ఓటరుకు ఇప్పుడు మీకు 2 ఫారాలు ఇస్తున్నారు. అందులో మీరు ఉన్న ఫోటో బాగుంటే ఉంచండి లేదా లేటెస్ట్ ఫోటో ఇవ్వండి. 2. ఇది అతి ముఖ్యమైనది 2002 లో మీ ఓటు ఎక్కడుంది అనేది ఫారం లో ఖచ్చితంగా రాయాలి. 3. పెళ్ళిచేసుకుని అత్తారింటికి వచ్చి ఇక్కడ ఓటు ఉంటే ఆ అమ్మాయి తల్లి,తండ్రి వివరాలు ఇవ్వాలి. అంటే వాళ్ళ ఓట్లు 2002 లో ఎక్కడున్నాయి చూస్తారు దీనినే(మ్యాపింగ్)అంటారు. ఈ మ్యాపింగ్ జరగకపోతే మీ ఓటు తీసేస్తారు. అంటే ఏ రాజకీయ పార్టీ యో తీయరు ఎన్నికల అధికారి సిస్టమ్ లో తొలగిస్తారు. ప్రతీ ఒక్క ఓటరు బద్ధకించకుండా మీకు తెలియకపోతే మీ బూత్ బి ఎల్ ఓ దగ్గరకు వెలితే వాళ్ళ అప్ లో మ్యాపింగ్ చేస్తారు. లేదా వాళ్ళు మీ ఇంటికి వచ్చినపుడు ఖచ్చితంగా మీరు ఉంది చేయించుకోవాలి. రాకపోతే ఫోన్ చేసి రమ్మనండి లేదా వెళ్ళండి. 4. కొత్త ఓటు కావాలన్న ఓటు అడ్రస్ మార్పుకు ఫారం 6కానీ 8 కానీ ఇస్తారు తీసుకుని పూర్తి చేసి ఇవ్వండి. మీరు బద్దకిస్తే మీ ఓటు ఉండదు తస్మాత్ జాగ్రత్త.

## మోదీతో రామ్ చరణ్.. ఫొటోలు పంచుకున్న చిరంజీవి





రామ్ చరణ్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించడంపై అగ్రకథానాయకుడు చిరంజీవి ఆనందం వ్యక్తం చేశారు. మోదీతో చరణ్ కలిసున్న ఫొటోలను తాజాగా పంచుకున్న చిరు.. పుత్రుడు జన్మించినప్పుడు పుత్రోత్సాహం కలగదని, ప్రజలందరూ ఆ పుత్రుడిని ప్రశంసిస్తున్నప్పుడు కలుగుతుందని సుమతీ శతకంలోని పద్యాన్ని గుర్తుచేసుకున్నారు."ఇటీవల జరిగిన రిపబ్లిక్ సమిట్ కార్యక్రమంలో రామ్ చరణ్‌ను 'న్యూ ఏజ్ మెగాస్టార్' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంబోధించడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. అలాంటి ప్రతిష్ఠాత్మక వేదికలపై చరణ్‌కు లభిస్తున్న గుర్తింపు, గౌరవం చూస్తుంటే ఒక తండ్రిగా గర్వంగా ఉంది. తన కృషి, అంకితభావం, నటనతో ప్రేక్షకుల అభిమానాన్ని మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా విశేషమైన గుర్తింపును కూడా సంపాదించుకోవడం నిజంగా సంతోషకరం. ఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. తాజాగా జరిగిన 'పెద్ది' విజయోత్సవ వేడుకలోనూ రామ్‌చరణ్‌పై చిరంజీవి ప్రశంసలు కురిపించారు.

## కేవలం డబ్బు సంపాదించాలనే ఇండస్ట్రీకి వచ్చా.. కానీ: అక్షయ్ కుమార్

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన 35 ఏళ్ల సినీ కెరీర్‌లో అతిపెద్ద పశ్చాత్తాపాన్ని పంచుకున్నారు. 'వెల్‌కమ్ టు ది జంగిల్' విడుదలకు సిద్ధమవుతున్న వేళ.. ఇటీవల ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు.



"చిత్రపరిశ్రమలో 35 ఏళ్లు కొనసాగడం అంటే చాలా పెద్ద విషయం. ఎంతో మందిలో ఒక్కరికే ఆ అవకాశం వస్తుంది. నేను ఇంకో 40 ఏళ్లు పూర్తి చేసుకోవాలని కోరుకుంటున్నా. డబ్బు సంపాదించడం కోసమే పరిశ్రమకు వచ్చాను. కానీ, ఇప్పుడు మాత్రం నటన నాలో భాగమైపోయింది. చనిపోయే వరకూ నటిస్తూనే ఉండాలని కోరుకుంటున్నా. ఒకప్పుడు వరుసగా ఒకే జానర్ సినిమాల్లో నటించాను. వెనక్కి తిరిగి చూసుకుంటే విభిన్నంగా ఎంచుకోనందుకు నాపై నాకే కోపం వచ్చింది. యాక్షన్ పాత్రలు మాత్రమే చేస్తానని అందరూ అనుకున్నారు. దీంతో కొత్త కథలపై దృష్టిపెట్టా.. 'టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథ', 'ప్యాడ్ మ్యాన్' లాంటి విభిన్న చిత్రాలు చేశా. కొందరు ఏడాదికి ఒక సినిమా చాలు అంటారు. కానీ నేను ప్రతిరోజూ పనిచేయాలనుకుంటా. ఫలితం ఆశించకుండా ఏడాదికి కనీసం నాలుగు సినిమాలు చేయడం నా బాధ్యతగా భావిస్తున్నా" అని అక్షయ్ స్పష్టం చేశారు.అక్షయ్ నటించిన 'వెల్‌కమ్ టు ది జంగిల్' జూన్ 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'భూత్ బంగ్లా' తర్వాత ఈ ఏడాదిలో ఆయన నుంచి వస్తున్న రెండో చిత్రమిది. అహ్మద్ ఖాన్ దర్శకత్వం వహించిన ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో రవీనా టాండన్, దిశా పటానీ తదితరులు నటించారు.

## సమంత సత్తాను తక్కువగా అంచనా వేశారు: రాజ్ నిడిమోరు



సమంత ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'మా ఇంటి బంగారం' మంచి ఆదరణ సొంతం చేసుకుంటూ.. ఐదు రోజుల్లోనే రూ.50 కోట్లు సాధించింది. ఈ సినిమా విజయంపై సమంత భర్త రాజ్ నిడిమోరు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సమంత సత్తాను తక్కువగా అంచనా వేశారన్నారు."మా ఇంటి బంగారం' విడుదలకు ముందు మా చిత్రబృందం ఇండస్ట్రీకి చెందిన ఒక వ్యక్తిని కలిసింది. సినిమాపై పబ్లిక్ టాక్ గురించి అడిగింది. ఆయన చెప్పిన దానికి మేం ఆశ్చర్యపోయాం. 'ఎవరూ ఏం మాట్లాడుకోవడం లేదు. అయినా.. మహిళా ప్రాధాన్యత చిత్రాలపై అంచనాలు ఉండవు. థియేటర్‌లోకి వచ్చాక బాగుంటే చూస్తారు.. లేదంటే లేదు' అని చెప్పారు. ఆ సమయంలో ఆయన మాటలు కఠినంగా అనిపించినా నిజమే కదా అనుకున్నాం. కానీ, మొదటి రోజు వసూళ్లు వచ్చాక మాకు ఒక విషయం అర్థమైంది. థియేటర్లకు జనాలను భారీగా తీసుకువచ్చే కెపాసిటీ సమంత కు ఉందని ఈ ఓపెనింగ్స్ మరోసారి గుర్తుచేశాయి" అని రాజ్ అన్నారు.

## నేను మాట్లాడినా.. మాట్లాడకపోయినా తప్పే: రజనీకాంత్




వేదికపై మాట్లాడాలంటే ప్రస్తుతం తాను సంకోచిస్తున్నట్లు అగ్ర కథానాయకుడు రజనీకాంత్ చెప్పారు. ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. రజనీకాంత్ ప్రధాన పాత్రలో అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో ఓ సినిమా రానున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. కమల్ హాసన్ నిర్మాతగా వ్యవహరిస్తోన్న ఈ సినిమాలో సిమ్రాన్, రాశిఖన్నా కథానాయికలుగా కనిపించనున్నారు. నేడు ఈ సినిమా టైటిల్ రివీల్ ఈవెంట్‌ను నిర్వహించారు. 'ధర్మన్' (Dharman) పేరును ఖరారు చేశారు.

**చాలా కాలం తర్వాత అర్థమైంది..**

ఈ కార్యక్రమంలో రజనీకాంత్ (Rajinikanth) మాట్లాడుతూ.. "వేదికపైకి పిలవగానే మాట్లాడటానికి ప్రస్తుతం సంకోచిస్తున్నాను. నేను ఏం మాట్లాడినా.. అదో సమస్య అవుతోంది. అది నాతో పాటు ఇతరులకూ ఇబ్బంది కలిగిస్తోంది. మాట్లాడకపోతే.. ఎందుకు మాట్లాడటం లేదని అడుగుతారు. మాట్లాడితే, ఇప్పుడే ఎందుకని అంటారు. మౌనంగా ఉండొచ్చు కదా అని మరికొందరు సూచిస్తారు. మనల్ని ఇష్టపడని వారికి మనం ఏం చేసినా నచ్చదని.. ఇవన్నీ విన్నాక నాకు అర్థమైంది" అని అన్నారు.

**అందుకే నలుగురు దర్శకులను మార్చాం..**

ఈ ప్రాజెక్ట్‌కు అశ్వత్ మారిముత్తు నాలుగో దర్శకుడని రజనీకాంత్ తెలిపారు. దీని వెనక కారణాన్ని వివరించారు. "మొదట ఈ ప్రాజెక్ట్‌ను దర్శకుడు రవికుమార్‌తో చేయాలనుకున్నాం. కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. తర్వాత సుందర్‌ని ఎంపిక చేశాం. ఆయనకు ఇతర ప్రాజెక్టులు ఉండడంతో వైదొలిగారు. ఆ తర్వాత శిబి చక్రవర్తిని ఖరారు చేశాం. ఆయన మాకు వేరే కథ వినిపించారు. చివరకు అశ్వత్‌తో సినిమాను ఖరారు చేశాం" అని వెల్లడించారు.

**వేపచెట్టు కింద కూర్చున్న మేం..: కమల్ హాసన్**

ఈ కార్యక్రమంలో కమల్ హాసన్ (Kamal Haasan) మాట్లాడుతూ.. రజనీతో కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. "ఒకప్పుడు ఏవీఎం స్టూడియోలోని వేప చెట్టు కింద కూర్చున్న ఇద్దరు యువకులు ఇంత దూరం ప్రయాణించడం గర్వంగా ఉంది. మేం విజయం సాధిస్తామని కచ్చితంగా నమ్మి ముందుకు సాగాం. కానీ ఈ స్థాయిలో అగ్రకథానాయకులుగా మారతాం అని ఊహించలేదు. సాధారణంగా, సినిమా పనుల్లో హీరో రిలాక్స్‌డ్‌గా ఉంటే, నిర్మాత హడావుడి చేస్తారు. కానీ ఈ ప్రాజెక్ట్‌లో మాత్రం రజనీకాంత్ ఎవరినీ నిద్రపోనివ్వడం లేదు. ప్రకటించిన నాటి నుంచి ఆయన అందరికీ ఫోన్ చేసి, తాను కమల్ హాసన్ నిర్మాణంలో నటిస్తున్నానని చెబుతూనే ఉన్నారు" అని కమల్ సరదాగా చెప్పారు.

**రజనీ చెప్పిన మాట అదే..: అశ్వత్ మారిముత్తు**


ఈ సినిమా ప్రకటించగానే రజనీకాంత్ తనకు ఓ వాయిస్ నోట్ పంపారని దర్శకుడు తెలిపారు. మనం ఎలా అయినా కచ్చితంగా హిట్ కొట్టాలని చెప్పారన్నారు. "ఒక స్టార్ హీరో నిర్మిస్తున్న సినిమాలో మరో స్టార్ హీరో నటిస్తున్నారు. చరిత్రలో గుర్తుండిపోయే సినిమా ఇది. ఈ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. ఇందులో 8 పాటలు ఉంటాయి. అన్నీ భిన్నంగా అనిపిస్తాయి" అని తెలిపారు.

## రామ్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో కొత్త సినిమా!



డెస్క్: రామ్ పోతినేని ప్రధాన పాత్రలో నటిస్తూ తొలిసారి మెగా ఫోన్ చేపట్టి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆరాపో23'(వర్కింగ్ టైటిల్). రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై కృష్ణ పోతినేని నిర్మాణంలో ఈ సినిమాను భారీ స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రామ్ కెరీర్లోనే అత్యధికంగా దాదాపు రూ.100 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మించనున్నట్లు తెలుస్తోంది. అత్యున్నత సాంకేతిక విలువలతో, ఓ విభిన్న నేపథ్యంలో తెరకెక్కించనున్న ఈ సినిమా కోసం జాతీయ స్థాయిలో పేరుగాంచిన టెక్నీషియన్లను ఎంపిక చేసుకున్నారు. జాతీయ అవార్డు గ్రహీత అయిన తిరు ఈ సినిమాకు ఛాయాగ్రాహకుడిగా ఉన్నారు. ఈ చిత్రంలో పోరాట ఘట్టాలకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందట. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచేలా ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ పీటర్ హెయిన్ నేతృత్వంలో వాటిని చిత్రీకరించనున్నారు. అనుభవజ్ఞుడైన ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్.ప్రకాశ్ ఈ సినిమా కోసం హైదరాబాద్ శివారులో పలు సెట్లను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం.

## ఎట్టకేలకు 'సర్దార్ 2' రిలీజ్ డేట్ వచ్చేసింది..



విజయవంతమైన 'సర్దార్' సినిమాకి కొనసాగింపుగా కథానాయకుడు కార్తి.. దర్శకుడు పీఎస్ మిత్రన్ కాంబోలో రూపొందిన చిత్రం 'సర్దార్ 2'. ఎన్నో నెలలుగా ఈ సినిమా విడుదల తేదీ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ విడుదల తేదీని టీమ్ ప్రకటించింది. సెప్టెంబర్ 10న దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపింది.గతేడాది జూన్‌లోనే ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ఎట్టకేలకు రిలీజ్ డేట్ రావడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొదటి భాగం హిట్ కావడంతో 'సర్దార్ 2'పై అంచనాలు నెలకొన్నాయి. కార్తికి జోడీగా మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ కనిపించనున్న ఈ సినిమాలో ఎస్‌జే సూర్య 'బ్లాక్ డాగర్' పాత్రలో పవర్‌ఫుల్ విలన్‌గా నటించారు.